# సుస్థిర వ్యవసాయంపై జాతీయ మిషన్

# (NMSA)

EMPTY PAGE

# వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD)

## 1. ప్రాధమిక సమాచారము :

ఆంధ్రప్రదేశ్‌లోని నికర సాగుబడి విస్తీర్ణములో 57% వర్షాధార వ్యవసాయం క్రిందనే ఉన్నది. ఈ ప్రాంతమంతా చాలినంతగా వర్షపాతం లేకుండా, వర్షపాతమున్నా అప్పుడప్పుడు పడి, వచ్చిన వర్షం నీరు నిల్వ కాకుండా ఎక్కువ వృధా అవుతుంది. అట్లే క్రమేణా నేల క్షీణత ఎక్కువగా ఉండును. సంవత్సరములో చాలా భాగం కరువు బారిన పడుచుండును. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వర్షాధార ప్రాంతాలను అభివృద్ధి పరుచుటకోసం తగిన ప్రాముఖ్యతనిస్తుంది. అంతేగాక లభ్యమైన ప్రకృతి వనరులను ఎక్కువగా ఉపయోగించుకొనుచు సుస్థిర పద్ధతిలో రైతులకు జీవనోపాధిని, ఆర్థిక స్థిరత్వాన్ని అందించవలెనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది.

వర్షాధార వ్యవసాయం కష్ట సాధ్యము. ఎందుకంటే ఆ వ్యవసాయం వాతావరణ పరిస్థితులపైన ఆధారపడును. ఇటీవల సంభవించిన వాతావరణ మార్పులు, రైతులలో ఆందోళన కల్గించుచున్నవి. వాతావరణ పరిస్థితులలో ఏర్పడే మార్పుల వలన కలుగు నష్టాలను తగ్గించుటకు రైతులకు అవసరమైన అవకాశాలను కల్పించి వ్యవసాయం వల్ల ఎక్కువ రాబడి వచ్చునట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రకృతి వనరులను వీలైనంత సమర్థవంతంగా ఉపయోగించుకొనుచూ. వేర్వేరు అవకాశాలను కల్పించవలెను. ఈ సందర్భంలో వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) ప్రణాళిక రాష్ట్రానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యతను వహిస్తుంది.

## 2. ఆచరించాల్సిన పద్ధతి :

### 2.1. సమూహ ఆధారిత పద్ధతిని అనుసరించుట :

జాతీయ సుస్థిర వ్యవసాయ మిషన్ (NMSA) క్రింద వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) ప్రణాళికను అమలు చేయుటకు సుమారు 100 హెక్టారుల ప్రాంతము ఎన్నుకొనబడును. చాలా వరకు ఈ సమూహము 1లేక2 గ్రామాలకు చెందినదిగా ఉంటుంది. 100 పైబడి సమూహాలు ఎన్నుకోబడి, వివరాలతో కూడిన ప్రాజెక్టు నివేదిక సిద్ధపరచబడును.

### 2.2. సమూహమును ఎన్నుకొను పద్ధతి :

ఎ) జాతీయ ఆహార భద్రతా మిషన్ (NFSM) మరియు జాతీయ నూనెగింజలు, ఆయిల్‌పామ్ మిషన్ (NMOOP) ప్రణాళికలో తెలిపిన పద్ధతులను అనుసరించి ఈ గ్రామ సమూహాలు ఎన్నుకోబడును. ఎందుకంటే ఈ ప్రణాళికలు సాగుబడిని ప్రోత్సహించును. ఈ పథకాన్ని ఉపయోగించి, సాగుబడి చేయు భాగాన్ని ఎన్నుకొనుట చేయవలెను.జాతీయ సుస్థిర వ్యవసాయ మిషన్ (NMSA) వనరులను ఉపయోగించుచూ, పాడి పరిశ్రమ, వనసంరక్షణ, అడవులలో పచ్చిక బయళ్లు ఉన్న ప్రాంతము మొదలగు ఇతర వనరులను రాబడిని పెంచుకొనే చర్యలను ఉపయోగించుకోవలెను.

బి) ఇది నదీ పరివాహక ప్రాంత కార్యక్రమము. కనుక నదీ పరివాహక ప్రదేశాలు సమగ్ర నీటి పరీవాహక ప్రాంత యాజమాన్య కార్యక్రమము (IWMP) క్రింద ఉపయోగించుకోవలెను లేక ఇతర నదీవాహక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవలెను.

సి) నిరంతరము సాగుబడి వసతులు అందుబాటులో లేని గ్రామాలు

డి) వ్యవసాయపద్దతులను అభివృద్ధి చేయుటకు తగిన వసతిగల గ్రామాలు, రైతులు ఇష్టంగా ఉన్నచో ఎన్నుకొనవలెను.

## 2.3. ముందుగా ప్రాముఖ్యతను ఇవ్వవలసిన అంశము :

2.3.1) ఒక ప్రత్యేక గ్రామ సమూహము సమగ్ర వ్యవసాయ పద్ధతికే తగినట్లు ఉండును. కానీ ప్రత్యేకమైన సాగుబడి పద్ధతి అక్కడ పూర్తిగా సాధ్యము కాకపోవచ్చును. అక్కడి సామాజిక, సాంస్కృతిక పోలికలను బట్టి ప్రత్యేకమైన సమగ్ర వ్యవసాయ పద్ధతిని ఒక గ్రామ సమూహములో అనుసరించవచ్చును. ఆ విధంగా వార్షిక కార్యాచరణ పథకాన్ని సిద్ధపరచవలెను.

2.3.2) రాష్ట్రములో సమగ్ర నీటిపరీవాహక ప్రాంత యామాన్య కార్యక్రమము (IWMP)తో సహా ఎక్కువ నదీపరివాహక యాజమాన్య కార్యక్రమాలు చేపట్టబడుచున్నాయి. భూమిని, నీటిని సంరక్షించుకొను కార్యక్రమాలు, ఉ దా: కాంటూరు బండింగ్, గ్రేడెడ్ బండింగ్, గల్లీప్లగ్గింగ్, నాలాబండ్స్, టెర్రాసింగ్, కాంటూర్ ట్రెంచింగ్, మొ။లగు నదీపరివాహక కార్యక్రమాలు సబ్సీడీపై చేపట్టబడుచున్నవి.

సంరక్షణ అవసరమైన పొలాలలో వనరుల సంరక్షణా పద్ధతులు అవలంబించబడును. రైతులు ప్రత్యేకంగా తమ పొలాలలో నీటిని నిల్వ ఉంచు పద్ధతులను అవలంబించుటకు అనుమతించవలెను. లేదా MNREGS కార్యక్రమము యొక్క మార్గదర్శకాల ద్వారా పంచాయితీరాజ్ సంస్థలకు సమాచారాన్ని ప్రచారము చేయవలెను.

2.3.3) సమగ్ర వ్యవసాయ పద్ధతి క్రింద వన సంరక్షణ, పశుపోషణ, పాడి పరిశ్రమ, మత్స్యపరిశ్రమ, అటవీ పచ్చిక బయళ్ళ కార్యక్రమాలను ఎంపిక చేయబడిన గ్రామ సముదాయాలలో, వ్యవసాయశాఖ అమలుచేయును. రాష్ట్రము యొక్క అవసరాలను, రాష్ట్రములో వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పంట ఆధారిత సాగుబడి పద్ధతి, వనసంరక్షణ ఆధారిత సాగుబడి పద్ధతి, అటవీ పచ్చిక బయళ్ళు, పశుగ్రాసము అభివృద్ధి, కూరగాయలు, పూలతోటలు మొ။నవి సమగ్ర సాగుబడి క్రింద దాణా నిల్వగుంటలు, పశుగ్రాసముల అభివృద్ధి చేపట్టబడును.

2.3.4) పంట ఉత్పత్తిలో నీరు చాలా ముఖ్యమైన వనరు. అంతేకాక వేర్వేరు పంటలను పండించుటకు నీరు అవసరము. కావున నీటిని సక్రమముగా వినియోగించుటకు సంబంధించిన కార్యక్రమాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించవలెను వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) పథకము క్రింద ఎక్కువ లాభము చేకూర్చు కార్యక్రమాలలో గాదెలు, గిడ్డంగుల వసతులు కూడా చేర్చబడినవి.

2.3.5) ఈ పథకము క్రింద నీటిని సమర్ధవంతముగా ఉపయోగించుటకు 25% సాగుబడి విస్తీర్ణాన్ని సూక్ష్మ నీటిసేద్యం బిందు సేద్యం మరియు స్ప్రింక్లర్ల ద్వారా చేసిన వ్యవసాయం ఎక్కువ పంటను ఇచ్చును.

## 2.4. అమలుపరచు విధానం :

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకమును ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ వారు అమలు చేసెదరు. ఈ పథకంలోని వివిధ అంశాలను సరిగా అమలు చేయుటకు, వ్యవసాయ కమీషనర్‌గారు ప్రణాళికను రూపొందించి పర్యవేక్షణ చేసెదరు. రాష్ట్రస్థాయిలో జాతీయ సుస్థిర వ్యవసాయ మిషన్ (ఎన్‌ఎంఎస్‌ఎ)లోని వివిధ అంశాల అమలు జరుపుతున్న తీరును రాష్ట్రస్థాయి మంజూరు కమిటీ పర్యవేక్షించును.

జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళికను జిల్లా పర్యవేక్షణ కమిటీ (డిఎంసి) చైర్మన్, జిల్లా కలెక్టరు ఆమోదించెదరు. జిల్లా పర్యవేక్షణ కమిటీ ఆర్‌ఎడిలోని వివిధ భాగములు అమలు చేయుటకు సూచనలు, సలహాలు ఇస్తారు.

సబ్ డివిజన్ స్థాయిలో వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, ఉప వ్యవసాయ సంచాలకులు పర్యవేక్షణ చేసెదరు. గ్రామ సమూహ స్థాయిలో వ్యవసాయ అధికారి, క్షేత్రస్థాయి అధికారులు మరియు రైతులు కలిసి వివరాలతో కూడిన నివేదికను (డిపిఆర్) జిల్లా పర్యవేక్షణ కమిటీ ఆమోదము కొరకు పంపుతారు.

### వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం అమలుకు మార్గదర్శకాలు :

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కేవలం పంట సాగుబడికి వనరులు పంపిణీ చేయు పథకం కాదు. భారత ప్రభుత్వం మంజూరు చేసిన మార్గదర్శకాలు అనుసరించి సమగ్ర వ్యవసాయ సాగుకు (ఐఎఫ్ఎస్) అవసరమైన మొత్తం ఉత్పత్తి ఖర్చులను రైతు/లబ్ధిదారునికి ఇవ్వవలెను.

1. ఎంపిక చేసిన గ్రామ సమూహము నందు రైతు/లబ్ధిదారుడు తాను చేపట్టదలచిన సమగ్ర వ్యవసాయ సాగు పద్ధతి మరియు ఖర్చు వివరాలతో కూడిన దరఖాస్తును వ్యవసాయ అధికారికి ఇవ్వవలెను. విలువ జోడించిన ఉత్పత్తులు మరియు పశువులు కొనుగోలు చేయునపుడు రాయితీ మినహాయించి రైతు చెల్లించవలసిన మొత్తం వివరాలను దరఖాస్తులో నింపవలెను.

   లబ్ధిదారుల తరపున సంబంధిత సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎడిఎ.ఎస్‌సి) ఐఎఫ్ఎస్‌కు కావలసిన వనరులు మరియు విలువ జోడించిన ఉత్పత్తులు, పశువులు కొనుగోలు చేసి వాటిని తిరిగి లబ్ధిదారునికి ఇవ్వవలెను. సంస్థకు చెల్లించవలసిన రాయితీని డిడి రూపంలో ఇచ్చుటకు ఉప వ్యవసాయ సంచాలకులు వారు సిఫార్సు చేయవలెను.

2. ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) యొక్క ధరలను సహాయ వ్యవసాయ సంచాలకుల వారు పరిశీలించి ధృవీకరించవలెను. నీటి సరఫరా చార్జీలను కూడా సమగ్ర వ్యవసాయ సాగు ఖర్చులో కలుపుకొనవచ్చు. (సహాయ వ్యవసాయ సంచాలకుల ఆమోదం అవసరము.)

3. పంట ఉత్పాదకాల కొనుగోలు బిల్లును మరియు సమగ్ర వ్యవసాయ సాగుకు లబ్ధిదారుడు చేపట్టిన పనులకు సంబంధించిన రసీదును వ్యవసాయ అధికారికి ఇవ్వవలెను. ఈ వివరాలను వ్యవసాయ అధికారి రిజిస్టర్‌లో నమోదు చేయవలెను. సమగ్ర వ్యవసాయ సాగుకు సంబంధించిన అన్ని ఖర్చుల వివరాలు లబ్ధిదారుని వారీగా ఎమ్‌బుక్ / రిజిస్టరులో వ్యవసాయ అధికారి పొందుపరచవలెను. ప్రతి గ్రామ సమూహములో వర్షాధార ప్రాంత అభివృద్ధి (RAD) క్రింద చేపట్టిన పనులను సహాయ వ్యవసాయ సంచాలకులు 50 శాతం ఉప వ్యవసాయ సంచాలకులు 25 శాతం మరియు జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు 5 శాతం తనిఖీ చేయవలెను.

4. తనిఖీ జరిగిన పిమ్మట వ్యవసాయ అధికారి సిఫార్సు మేరకు సహాయ వ్యవసాయ సంచాలకులు లబ్దిదారునికి అందించవలసిన సహకారము / రాయితీ కొరకు మంజూరు చేయవలెను. ఫోటోగ్రాఫ్‌లతో కూడిన డాకుమెంటేషన్ తప్పనిసరి. ధర ప్రయోజనాల నిష్పత్తిని ప్రతి లబ్దిదారునికి తయారు చేయవలెను. వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంలో అన్ని కార్యకలాపాల వివరాలను డిజిటలైజ్డ్ మ్యాప్‌లో సూచించవలెను. ఈ సమాచారమును సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రధాన కార్యాలయమునకు తెలుపవలెను.

5) లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో నగదు జమచేసే ముందు ఎమ్ బుక్‌లో సహాయ వ్యవసాయ సంచాలకులు నమోదు చేసిన పనుల వివరాలను ఉప వ్యవసాయ సంచాలకులు పరిశీలించి ధృవీకరించవలెను.

6. జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఖాతానుండి నగదును ఆన్‌లైన్ ద్వారా లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయవలెను.

7. లబ్దిదారులకు అందజేసిన రాయితీ వివరాలను వర్గాల వారీగా (ఎస్‌సి, ఎస్‌టి, బిసి, జనరల్, మేల్, ఫిమేల్) పొందుపరచి ప్రతినెలా నివేదికను అధికార కార్యాలయమునకు పంపవలెను.

8. లబ్దిదారుల వివరాలను గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో పెట్టవలెను. గ్రామ సర్పంచ్‌కి, స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయవలెను.

## ఆశించిన ఫలితాలు :

1. సుమారు 9,000 హెక్టారుల విస్తీర్ణం సమగ్ర సాగుబడి క్రింద వచ్చును.
2. రైతులు తేనెటీగల పెంపకము, హరిత గృహనిర్మాణపద్ధతులు, ఉద్యానవన పంటల సాగుపై చేపట్టేసాగుబడి పద్ధతుల ద్వారా వివిధ రకాలైన జీవనోపాధి అవకాశాలు పొందుదురు.
3. నీటిపారుదల మరియు నీటిని సక్రమంగా వినియోగించు కార్యక్రమాల వలన సాగుబడి స్థిరత్వము ఏర్పడును. నీటి ఉపయోగము సమర్ధముగా నిర్వహింపబడును.
4. ప్రాజెక్టు ప్రాంతము సాగుబడి యొక్క సాంద్రత 15 నుండి18% వరకు పెరుగును.
5. గ్రామ సముదాయాలలో ఈ పద్దతిని అవలంబించుట వలన రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుదురు. తద్వారా వర్షాధార వ్యవసాయాన్ని గురించి వారి వైఖరిలో మార్పు వచ్చును.

## 2017-18 సంవత్సరానికి ఆర్.ఎ.డి జిల్లావారి బడ్జెట్ వివరాలు

(రూ. లక్షలు)

| క్ర. సం | జిల్లా | జనరల్ | ఎస్‌సిఎస్‌పి | టి.ఎస్.పి | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 44.00 | --- | 65.00 | 109.00 |
| 2 | విజయనగరం | 36.00 | --- | 75.00 | 111.00 |
| 3 | విశాఖపట్నం | 113.00 | --- | 18.00 | 131.00 |
| 4 | తూర్పు గోదావరి | 0.00 | --- | 85.00 | 85.00 |
| 5 | ప్రకాశం | 334.00 | 81.00 | --- | 415.00 |
| 6 | నెల్లూరు | 126.00 | 42.00 | --- | 168.00 |
| 7 | చిత్తూరు | 458.00 | 105.00 | --- | 563.00 |
| 8 | అనంతపురము | 334.00 | 81.00 | --- | 415.00 |
| 9 | కడప | 374.00 | 89.00 | --- | 463.00 |
| 10 | కర్నూలు | 380.00 | 90.00 | --- | 470.00 |
|  | వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయము, గుంటూరు | 117.00 | --- | --- | 117.00 |
|  | **మొత్తం** | **2316.00** | **488.00** | **243.00** | **3047.00** |

# ప్రధానమంత్రి కృషి సించాయి యోజన

వ్యవసాయ ఉత్పాదకతను పెంచే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం **'ప్రతి పొలానికి నీరు'** మరియు **'ప్రతి చుక్కనీటితో ఎక్కువ పంట'** అనే దృక్పథంతో నీటి వనరులను సమకూర్చుకొని వాటి పంపిణీ యాజమాన్యం, క్షేత్ర వినియోగం మరియు విస్తరణ కార్యక్రమాల సమూల పరిష్కారంతో ప్రస్తుతం అమలులో ఉన్న

1. తీవ్రతర నీటి ఉపయుక్త కార్యక్రమం
2. సమీకృత నీటి పరివాహక యాజమాన్య కార్యక్రమం
3. క్షేత్ర నీటి యాజమాన్యం

కార్యక్రమాలను సమ్మిళితం చేసి ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన అనే కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

**ఉద్దేశాలు :**

★ క్షేత్రస్థాయిలో నీటి వనరులను వాటి పంపిణీ సమర్థ వినియోగాన్ని సమీకృత పరచుకొని సరైన సాంకేతిక పద్ధతుల ద్వారా నీటిని సమర్థంగా వాడుకోవడానికి సాగునీటిపై పెడుతున్న పెట్టుబడులన్నింటిని సమ్మిళితం చేసి ప్రతి పొలానికి నీటి లభ్యతను పెంచి, నీటి సాగువిస్తీర్ణాన్ని విస్తృత పరచడం ద్వారా ప్రతి పొలానికి నీరు అందించుట

★ సూక్ష్మసేద్యం (తుంపర్లు, బిందుసేద్యం మరియు రెయిన్‌గన్) ద్వారా మరియు ఇతర నీటి పొదుపు పద్ధతుల వినియోగాన్ని పెంచడం. పొలంపై పొర్లుతున్న వరదనీటిని అరికట్టి, నీటికుంటల్లో నిలుపుకొని, క్షేత్రస్థాయి నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా నీటి వృథాని తగ్గించి, వాటి లభ్యత కాలాన్ని పెంచి 'ప్రతి నీటి బొట్టుకు ఎక్కువ పంట సాధించుట.

★ నేల మరియు నీటి సంరక్షణ, రిచార్జ్ ద్వారా భూగర్భజలాల పునరుత్పాదన, జీవనోపాధుల అవకాశాల కల్పన మరియు ఇతర సహజ వనరుల కార్యకలాపాల కొరకు నీటి పరివాహక విధానాన్ని వినియోగించుకొని మెట్టప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించుట

★ వర్షపు నీటిని ఒడిసి పట్టుకొనడానికి మరియు నీటి యాజమాన్యముపై రైతులకు మరియు క్రింది స్థాయి క్షేత్ర సిబ్బందికి పంట కేటాయింపుకు సంబంధించిన విస్తరణ కార్యక్రమాలను ప్రోత్సహించుట.

★ మున్సిపాలిటీల వృథా నీటిని శుద్ధిచేసిన తర్వాత పట్టణ పరిసర ప్రాంతాల వ్యవసాయానికి వినియోగించుటలో గల అవకాశాలను పరిశీలించుట.

★ ప్రతి పొలానికి సాగు నీటిని అందించాలనే లక్ష్యాన్ని సాధించుట కొరకు ప్రస్తుతం అమలవుతున్న అన్ని కార్యక్రమాలను సమ్మిళితం చేసి, స్థానిక పరిస్థితులకు అనువైన ప్రమేయాల ద్వారా అంతరాన్ని బర్తీ చేయాల్సిన అవసరం ఉంది.

నీటి వనరులు మరియు చిన్న నీటిసాగు, గ్రామీణాభివృద్ధిశాఖ (నీటి పరివాహక ప్రాంత అభివృద్ధి), వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సూక్ష్మనీటి సాగు విభాగం, భూగర్భజల శాఖలు వాటి సంబంధిత కార్యక్రమాలను అమలు చేస్తారు.

## చేయాల్సినది :

- ★ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా నీటి ప్రణాళికలను తయారు చేసి వాటిద్వారా వివిధ శాఖల కార్యక్రమాలకు కావాల్సిన నిధులకు సంబంధించిన ప్రతిపాదనలను పొందుపరచుట.
- ★ ఈ నిధులకు సంబంధించిన ప్రతిపాదనలను సవివరమైన ప్రాజెక్టు రిపోర్టు ద్వారా పొందుపరచుట.
- ★ ప్రస్తుత సంవత్సరానికి (ఆర్.ఆర్.ఎ., ఎ.ఐ.బి.పి.) కార్యక్రమాల్లో ఆచరణలో ఉన్న మార్గదర్శకాలను ఆధారంగా ప్రతిపాదనలను తయారు చేయుట.
- ★ జిల్లా నీటి ప్రణాళికలను ఎన్.ఐ.ఆర్.డి.లో శిక్షణ పొందిన అఖిల భారత సర్వీసులవారి ప్రావీణ్యతను, నీటి వనరుల శాఖ కన్సల్టెంట్ సలహాదారు ఉపయోగించుకొని ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన మార్గదర్శకాలలో గల నమూనాలో తయారు చేయవలెను.

## జిల్లా మరియు రాష్ట్ర నీటి ప్రణాళికలు :

ఈ యోజన ప్రణాళిక రూపొందించుటకు మరియు అమలు చేయుటకు జిల్లా నీటి ప్రణాళికలు మూలాధారం.

- ★ జిల్లా నీటి ప్రణాళికలు, సాగునీటి మౌళిక సదుపాయాలలోని అంతరాలను తెలియచేస్తాయి. మరియు జిల్లా సమగ్ర సాగునీటి అభివృద్ధి ముందస్తు మధ్య మరియు దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను, త్రాగునీరు, గృహ అవసరాల వినియోగము, సాగునీరు మరియు పరిశ్రమల అవసరాలను పొందుపరచుకొని నీటి వనరుల పంపిణీ వ్యవస్థ మరియు నీటి వినియోగ పద్ధతులను సమన్వయ పరచుకొని ఈ ప్రణాళికలు రూపొందించబడతాయి.
- ★ ఈ సాగునీటి ప్రణాళిలు మండల మరియు జిల్లా స్థాయిలో తయారు చేయబడతాయి.
- ★ గణాంక సేకరణ మరియు పటాల తయారీ అనుకూలతలను బట్టి ఈ ప్రణాళికలు ప్రథమంగా మండల స్థాయిలో తయారు చేయబడతాయి. ఒప్పంద సలహాదారు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా నీటి ప్రణాళికలు మరియు రాష్ట్ర నీటి ప్రణాళికలు తయారు చేయటంలో జిల్లా స్థాయి అధికారులకు తగు చేయూతనిస్తారు.
- ★ ఈ జిల్లా నీటి ప్రణాళికను జిల్లా పరిషత్ పరిపాలనా విభాగము వారు పరిశీలించిన పిదప రాష్ట్ర నీటి ప్రణాళికలో పొందుపరచడం జరుగుతుంది.
- ★ జిల్లా మరియు రాష్ట్ర నీటి ప్రణాళికలు, వివిధ కేంద్ర ప్రతిపాదిత మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికా పథకాల ద్వారా సమకూరిన వనరులు మరియు సేవలతో సమన్వయపరచి, ఈ నిధులను అవసరంమేర వినియోగించుట కొరకు తగు సమీకరణపై దృష్టి సారించాలి.

ఈ ముసాయిదా జిల్లా నీటి ప్రణాళికలో గౌరవ పార్లమెంట్ సభ్యులు మరియు శాసన సభ్యులయొక్క సలహాలను, తగు సాంకేతిక ప్రాతిపదికన పొందుపరచవలయును.

## జిల్లా నీటి ప్రణాళికలోని అంశాలు :

- ★ జిల్లా వివరాలు (నైసర్గిక స్వరూపం, నేల వినియోగం, వాతావరణం, వర్షపాతం ఇతరములు)
- ★ నీరు అందుతున్న అన్ని వనరులు
- ★ పంపిణీ వ్యవస్థ
- ★ నిరుపయోగమైన నీటి వనరులు
- ★ కొత్తగా లభ్యమయ్యే (ఉపరితల మరియు భూగర్భ) వనరులు
- ★ వాడుక మరియు రవాణా అవకాశాలు
- ★ అందుబాటులో ఉన్న లేదా కేటాయింపుకు అనుగుణంగా మరియు స్థానిక వ్యవసాయ పరిస్థితులకు సరిపడ్డ పంటలు మరియు పంటల విధానం
- ★ నీటి సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు
- ★ ఉపరితల మరియు భూగర్భ వనరుల నుండి నీటి వసతి కల్పించుట
- ★ నీటి పంపిణీ మరియు క్షేత్రస్థాయి వాడుక
- ★ నీటి వనరుల మరమ్మత్తు, మెరుగు పరచడం మరియు తిరిగి వాడుకలోనికి తీసుకురావడం
- ★ భారీ మరియు మధ్య తరహా నీటి వనరులు ఆయకట్టు అభివృద్ధి, తదితరములు
- ★ సాగునీటి సామర్ధ్య స్థాపన మరియు వినియోగం
- ★ ఆయకట్టు మొత్తం మీద ఖాళీ
- ★ ఈ ఖాళీ భర్తీ చేయడానికి కార్యాచరణ ప్రణాళిక
- ★ ఈ ప్రతిపాదనలు కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా మరియు ప్రధాన మంత్రి కృషి సించాయి యోజనకు అనుగుణంగా

## ఆంధ్రప్రదేశ్‌లో 2016-17 సంవత్సరంలో ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన అమలు :

2016-17 సంవత్సరములో మొత్తం 43.00 కోట్ల రూపాయలు పియం.కె.యస్.వై నిధులు మంజూరు చేయబడినవి. నీటికుంటలు లైనింగ్ మరియు బోరు బావులు చుట్టూ ఇంకుడు గుంటలు తవ్వడం ద్వారా నీటి లభ్యతను పెంచడం జరిగింది. ప్రకాశం, చిత్తూరు, కడప, అనంతపురం మరియు కర్నూ లు జిల్లాలలో మొత్తం 7942 నీటి కుంటలకు లైనింగ్ మరియు 1380 ఇంకుడు గుంటలు తవ్వడం జరిగింది.

## ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన

2017-18 సంవత్సరానికి రూ. 100.00 కోట్ల బడ్జెట్ కొరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రణాళిక సమర్పించడమైనది.

(రూ. లక్షలు)

| క్ర. సం | జిల్లా పేరు | జనరల్ | ఎస్‌సిఎస్‌పి | టిఎస్‌పి | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 304 | 64 | 32 | 400 |
| 2 | విజయనగరం | 304 | 64 | 32 | 400 |
| 3 | విశాఖపట్నం | 300 | 63 | 32 | 395 |
| 4 | కృష్ణా | 387 | 82 | 41 | 510 |
| 5 | గుంటూరు | 422 | 89 | 44 | 555 |
| 6 | తూర్పు గోదావరి | 304 | 64 | 32 | 400 |
| 7 | పశ్చిమ గోదావరి | 372 | 78 | 40 | 490 |
| 8 | ప్రకాశం | 901 | 189 | 95 | 1185 |
| 9 | నెల్లూరు | 349 | 74 | 37 | 460 |
| 10 | చిత్తూరు | 916 | 193 | 96 | 1205 |
| 11 | అనంతపురం | 1147 | 242 | 121 | 1510 |
| 12 | వైయస్ఆర్ కడప | 896 | 189 | 95 | 1180 |
| 13 | కర్నూలు | 995 | 210 | 105 | 1310 |
| | మొత్తం | 7600 | 1600 | 800 | 10000 |

# భూమి మరియు నీటి పరిరక్షణ

### ప్రాథమిక సమాచారము:

★ భూమి మరియు నీరు జీవితం యొక్క ఉనికికి అవసరమైన ప్రాథమిక వనరులు. జీవన కొనసాగింపుకు తగిన నిర్వహణకు అవసరమైన అత్యంత ముఖ్యమైన రెండు వనరులు. అయితే నేలకోత, పెద్ద ఎత్తున అటవీ నిర్మూలన, నిర్లక్ష్యంతో కూడిన మైనింగ్ కార్యకలాపాలు, చట్టం అతిక్రమణ, నిర్వహణలో లోపాలు వంటి వివిధ కారణములు వలన భూమి మరియు నీటి వనరులు నిరంతరంగా క్షీణించడం జరిగింది. ఈ ప్రకియల వలన వ్యవసాయ ఉత్పత్తి మరియు ఉత్పాదకత తగ్గుతాయి గనుక ఈ రెండు వనరుల సంరక్షణ చాలా అవసరం.

★ ప్రకృతిలో ఒక అంగుళం నేల ఎర్పడటానికి 600 నుండి 1000 సంవత్సరములు పడుతుంది. కాని సరైన విధానాలు అవలంబించకుండా మరియు నేలను సంరక్షించక పోవడం వలన అత్యంత విలువైన నేలను 2 నుండి 3 వర్షాల వలన కోల్పోవడం జరుగుతుంది. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 14.15 మినియన్ టన్నుల నేలను/ మట్టిని కోల్పోవడం జరుగుతుందని నివేదికలు తెలియజేస్తున్నాయి. రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు

మరియు పేదరికాన్ని నిర్మూలించడం కొరకు నేల మరియు నీటి సంరక్షణ విధానాలను పాటించవలసిన అవసరం ఉంది.

### ఉద్దేశాలు :

1. వర్షాధారిత వ్యవసాయ ప్రాంతాలలో నేలలో తేమ శాతం మెరుగు పరచడం.
2. వర్షపు నీటిని నిల్వ చేయడానికి కట్టడాలు నిర్మించి తద్వారా పంట పెరుగుదలలో క్లిష్టమైన దశల్లో సాగు నీరు అందించడం.
3. వర్షపు నీటి వృధా నివారించడం, సాగు ఖర్చు తగ్గించడం ద్వారా పంట దిగుబడి పెంచి తద్వారా వర్షాధార ప్రాంత రైతుల స్థితి గతులు మెరుగు పరచవలెను.

## 2016-17 సంవత్సరములో భూమి మరియు నీటి పరిరక్షణ కార్యక్రమం అమలు.

2016-17 సంవత్సరంలో మొత్తం 1324 సబ్- సాయిలర్ పరికరాలను చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు మరియు ప్రకాశం జిల్లాలలో ఆర్ఎడి క్లస్టర్లకు పంపిణీ చేయబడ్డాయి. ఈ పరికరాలు ఉపయోగించి నేల క్రింద భాగంలో మట్టి గడ్డలను పగుల గొట్టి తద్వారా నేలలోని తేమ నిల్వ శాతం పెంచి మంచి దిగుబడి సాధించారు.

2017-18 సంవత్సరంలో నేల మరియు నీటి పరిరక్షణకు మొత్తం రూ. 991.00 లక్షల బడ్జెట్‌ను మంజూరు చేసారు.

### మంజూరైన జిల్లావారి మరియు కేటగిరీ వారి బడ్జెట్ వివరాలు

(రూ. లక్షలు)

| క్ర.సం | జిల్లా పేరు | జనరల్ | ఎస్‌సిఎస్‌పి | టిఎస్‌పి | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | ప్రకాశం | 125.42 | 26.5 | 13.25 | 165.17 |
| 2 | కర్నూలు | 125.42 | 26.5 | 13.25 | 165.17 |
| 3 | అనంతపురం | 125.42 | 26.5 | 13.25 | 165.17 |
| 4 | కడప | 125.42 | 26.5 | 13.25 | 165.17 |
| 5 | చిత్తూరు | 125.42 | 26.5 | 13.25 | 165.17 |
| 6 | నెల్లూరు | 125.42 | 26.5 | 13.25 | 165.17 |
| | మొత్తం | 752.52 | 159.00 | 79.50 | 991.02 |

❖ ❖ ❖